క్లుప్తంగా

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని మంగళవారం మాజీ మంత్రి శ్రీరాములు, పారిశ్రామికవేత్త గాలి జనార్దన్ రెడ్డి, తెలంగాణ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి దర్శించుకున్నారు. వారికి అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

సేవాలాల్ మహరాజ్ ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

తిరుపతి అర్బన్: అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని సేవాఘడ్‌లో నిర్వహించే సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల పోస్టర్లను మంగళవారం కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి ఆవిష్కరించారు. స్థిర నివాసం లేని బంజరాలను సేవాలాల్ మహరాజ్ తండాల్లో ఉండేలా చేశారని పేర్కొన్నారు. గుత్తి కార్పొరేటర్ హనుమంతు నాయక్, గిరిజన నవసమాజ్ అధ్యక్షుడు శివశంకర్‌నాయక్, నిర్వాహకులు హరి నాయక్, చంద్రశేఖర్‌నాయక్, భాస్కర్‌నాయక్, సునీల్ నాయక్, హనుమంత్ నాయక్ పాల్గొన్నారు.

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

పాకాల : నిర్మాణాత్మక మూల్యాంకన పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ బాబ్జీ తెలిపారు. ఆయన మంగళవారం ఎమ్మార్సీలో సీఆర్పీలు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ 1 నుంచి 8వ తరగతి వరకు ఓఎంఆర్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలన్నారు. 9, 10వ తరగతుల వారికి మామూలుగా నిర్వహించాలన్నారు. ఓఎంఆర్ షీట్స్‌ని ఆఫీస్‌కి చేర్చాలని, జవాబు పత్రాలను దిద్ది మార్కులను ఆన్‌లైన్ చేయాలన్నారు. సీఆర్పీలు శ్రీనివాసులు, ప్రకాష్‌రెడ్డి, మునికృష్ణ, శివకుమారి, జ్యోతి, ఆఫీస్ సిబ్బంది భార్గవి, దేవి పాల్గొన్నారు.

వేటూరి ప్రభాకరశాస్త్రికి నివాళి

తిరుపతి అలిపిరి: వేటూరి ప్రభాకరశాస్త్రి జయంతి సందర్భంగా మంగళవారం టీటీడీ ప్రాచ్య కళాశాలలో ఉన్న వేటూరి విగ్రహానికి టీటీడీ విద్యాశాఖాధికారి భాస్కర్‌రెడ్డి, శ్వేత సంచాలకులు ప్రశాంతి, కళాశాల ప్రిన్సిపాల్ కే.నారాయణస్వామిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేటూరి టీటీడీకి అందించిన సేవలు, అన్నమాచార్యులు రచించిన కీర్తనలు వెలుగులోకి తేవడానికి చేసిన పరిశోధనలను గుర్తు చేసుకున్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలికి వినతి పత్రం అందజేస్తున్న సిరాజ్ బాషా

తిరుపతి అర్బన్: జిల్లాలోని మైనారిటీల సమస్యలను పరిష్కరించాలని జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ సిరాజ్ బాషా కోరారు. ఆయన మంగళవారం జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సాహేజాదిను తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

80 మందికి జరిమానా

తిరుపతి లీగల్: తిరుపతిలో మద్యం తాగి వాహనాలు నడపడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి నేరాలకు పాల్పడిన 80 మందికి రూ.53,410 జరిమానా విధిస్తూ తిరుపతి మొదటి ప్రత్యేక కోర్టు మెజిస్ట్రేట్ సుబ్బలక్ష్మి మంగళవారం తీర్పు చెప్పారు. నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపరిచారు.

మందుల వితరణ

తిరుపతి తుడా: వెంకటేశ్వర కిడ్నీ పేషెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీహరి మంగళవారం కిడ్నీ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దాత చంద్రశేఖర్ సహకారంతో మందులు అందజేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరామయ్య తెలిపారు.

దేశానికే ఆదర్శంగా జగనన్న పథకాలు

- గడప గడపలోనూ విశేష ఆదరణ
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



పథకాలను ప్రజలకు వివరిస్తున్న డిప్యూటీ మేయర్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: దేశ రాజకీయ చరిత్రలోనే ఏ నాయకుడూ చేయలేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ మళ్లీ గెలవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం కార్పొరేటర్ కల్పనయాదవ్, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ బాషతో కలిసి తిరుపతి 30వ డివిజన్ నెహ్రూనగర్‌లో గడప గడప కూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశ రాజకీయాలకే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఆయనకు అండగా ఉండాలని ప్రజలను కోరారు. కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, రవీంద్రనాథ్‌రెడ్డి, షర్మిల, బండి మణి, మురళీయాదవ్, పసుపులేటి రవిశంకర్, బొనగ శ్రీనివాసులు, కన్నయ్య, రావూస్, హేమాద్రి, మోహన్‌కృష్ణ, జేవీ శ్రీనివాసులు, కోదండ, గల్లా కవిత, ప్రసన్న, వినయ్, నాగరాజ్, లోకేష్, హేమంత్‌సాయి, చరణ్, సాయి, షకీల పాల్గొన్నారు.

నల్లాని శ్రీరాములు సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: బాబు జగ్జీవన్‌రామ్ భవన్ కమిటీ చైర్మన్‌గా నల్లాని శ్రీరాములు చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. జగ్జీవన్ భవన్‌లో మంగళవారం నల్లాని శ్రీరాములు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లాని శ్రీరాములు బాబు జగ్జీవన్‌రామ్ భవన్ ఏర్పాటుకు ఎంతో శ్రమించారని కొనియాడారు. ఆయన ఆకస్మిక మరణం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు దేవుడు మనోస్థైర్యం అందించాలని ఆకాంక్షించారు. డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ, స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్‌కే.బాబు, రిటైర్డ్ ఏఎస్పీ పీసీ.స్వామి, కార్పొరేటర్ ఆరణి సంధ్య, అజయ్ మాట్లాడుతూ నల్లానితో తమకున్న పరిచయాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నల్లాని బాబు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ అమరనాథ్ రెడ్డి, వెంకటరత్నం, బీజీ.కుమార్, వెంకటేష్, అంకాలమ్మ ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, గంగులయ్య, మాజీ కౌన్సిలర్ సుబ్బయ్య, వెంకటేష్, మోహన్‌దాస్, రుద్రగోపి, కె.మురళి పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు

చంద్రగిరి: నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని త్యాగరాజ ఉత్సవ కమిటీ చైర్మన్ పండ్లూరు మునిరత్నం తెలిపారు. ఆలయాల ట్రస్టు బోర్డులో నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి ఒకరికి స్థానం కల్పించాలని ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయడం చారిత్రాత్మకమన్నారు. సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలని బీసీ వర్గాలకు పిలుపునిచ్చారు.

సీఎం జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం

తిరుపతి కల్చరల్: బీసీల పక్షపాతి సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తొండమల్ల పుల్లయ్య తెలిపారు. హిందూ ఆలయాల పాలక మండలిలో నాయీ బ్రాహ్మణులకు బోర్డు సభ్యులుగా చోటు కల్పించిన నేపథ్యంలో మంగళవారం సీఎం జగన్ చిత్ర పటంతోపాటు పూలే విగ్రహం సర్కిల్‌లో పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం జీవో 50ని తీసుకొచ్చి నాయీ బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని కాపాడారని తెలిపారు. జగనన్న చేదోడు పేరుతో రూ.10 వేలు, 150 యూనిట్ల ఉచిత విద్యుత్, వాయిద్య కళాకారులకు గుర్తింపు కార్డుల మంజూరు తదితర పథకాలతో నాయీ బ్రాహ్మణులను ఆదుకున్న ఏకైక నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. 44వ డివిజన్ కార్పొరేటర్ వరిగుంట నారాయణ, ఎస్వీ నాదస్వర పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నేతలు రాజారావు, చెర్లోపల్లి శంకర్, ఉదయగిరి రమేష్, శివ, శీను పాల్గొన్నారు.

ఊట్లవారిపల్లె ఆలయంలో హుండీల చోరీ



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

పాకాల : మండలంలోని ఊట్లవారిపల్లెకు సమీపం ఆనందగిరి కొండపై వెలసిన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసుల కథనం మేరకు.. సిబ్బంది మంగళవారం ఉదయం ఆలయాన్ని తెరిచేందుకు వెళ్లి చూడగా చోరీ జరిగినట్టు గుర్తించారు. దుండగులు సీసీ కెమెరాలు, కంప్యూటర్ ధ్వంసం చేశారు. హుండీని పగొలగొట్టి, రెండు హుండీలను కిందికి బోర్లించి కానుకలను చోరీ చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. వాచ్‌మెన్ మూడు రోజులుగా విధులకు రావడం లేదు. ఆలయం గురించి బాగా తెలిసిన వారే చోరీకి పాల్పడి ఉండ వచ్చన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రాజశేఖర్ తెలిపారు.

ఒక్కో హుండీలో రూ.లక్ష ఉండొచ్చు..

ఆలయంలోని 3 హుండీల్లో సుమారు రు.3 లక్షలకు పైగా ఉండవచ్చని ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి తెలిపారు. ఈ వారంలో హుండీ లెక్కించాల్సి ఉందన్నారు. ఆలయ భద్రతను మరింత పెంచుతామని తెలిపారు.

13 నుంచి రామలింగ చౌడేశ్వరి ఆలయ కుంభాభిషేకం

తిరుపతి రూరల్ : పుదిపట్ల పంచాయతీలో నిర్మించిన శ్రీరామలింగ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో 13 నుంచి 16వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. 13 సాయంత్రం 4 గంటలకు ఆలయం నుంచి గంగను, పుట్టమన్నును ఊరేగింపుగా తీసుకువచ్చి రాత్రికి అగ్నిప్రతిష్ఠ, గణపతి హోమం నిర్వహిస్తారు. 14వ తేదీ ఉదయం చౌడేశ్వరి, గణపతి, సుబ్రమణ్య, మహాలక్ష్మి, సరస్వతిదేవి, పార్వతీదేవి పూజలు, గోపుర కలశ ప్రతిష్ఠ, 108 కలశాలకు పూజలుచేస్తారు. రాత్రి మృత్యుంజయ హోమం నిర్వహిస్తారు. 15వ తేదీ మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, మహా మంగళహారతి ఇస్తారు. 16వ తేదీ మధ్యాహ్నం అమ్మవారి ప్రసన్నం, పూజా కార్యక్రమాలు నిర్వహించి రాత్రి అమ్మవారిని ఊరేగిస్తారు. తదనంతరం అలుగుసేవా కార్యక్రమాలతో కుంభాభిషేక మహోత్సవాలు ముగుస్తాయని ఆలయ నిర్వాహక కమిటీ పేర్కొంది.

డిజిటల్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తిరుచానూరు : డిజిటల్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ శారద తెలిపారు. సేఫర్ ఇంటర్నెట్ డే సందర్భంగా మంగళవారం పద్మావతి మహిళా వర్సిటీలో స్టూడెంట్ అఫైర్స్, సెంటర్ ఫర్ విమెన్ సేఫ్టీ సంయుక్తంగా సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఇంటర్నెట్ విస్తరణ ఫలితంగా సైబర్ నేరాలు కూడా పెరుగు తున్నాయని తెలిపారు. కొంతమంది మహిళలను వేధింపులకు గురిచేస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ పీస్ ఫౌండేషన్ సీనియర్ మేనేజ ర్ ఐఎల్ నరసింహారావు మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విమెన్ సేఫ్టీ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీరజ, ప్రొఫెసర్ అరుణ, పీఆర్వో శ్రీ రజని, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

నేడు రైతు సంఘాల నేతల చర్చాగోష్టి

తిరుపతి కల్చరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బుధవారం ఉదయం 10.30 గంటలకు అన్నమయ్య సర్కిల్ సమీపంలోనున్న చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో రైతు సంఘాల నేతలతో చర్చాగోష్టి నిర్వహించనున్నట్లు ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.జనార్దన్ తెలిపారు. బడ్జెట్‌లో రైతాంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ చేసి ప్రధానికి విజ్ఞాన పత్రం అందించనున్నట్లు పేర్కొన్నారు. చర్చాగోష్టికి అఖిల పక్ష రైతు సంఘ నేతలు పాల్గొని తమ అభిప్రాయాన్ని వెల్లడించాలని కోరారు.

తిరుపతి గంగమ్మకు విశేష పూజలు

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు చెరువు కట్టపై వెలసి న తిరుపతి గంగమ్మకు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మాఘ మాసం మంగళవారం కావడంతో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీలు

తిరుపతి అలిపిరి: టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీల్లో భాగంగా మంగళవారం టీటీడీ పరిపాలన భవనంలో పాసింగ్ ది లగేజ్, టెన్నికాయిట్ పోటీలు జరిగాయి. 45 ఏళ్లు పైబడిన మహిళలకు పాసింగ్ ది లగేజ్ పోటీల్లో ఎస్.కల్పన జట్టు విజయం సాధించగా, డాక్టర్ జి.నిర్మల జట్టు రన్నరప్‌గా నిలిచింది. 45 ఏళ్లలోపు మహిళా ఉద్యోగుల టెన్నికాయిట్ సింగిల్స్ పోటీల్లో పి.ధనశ్రీ విజయం సాధించింది. ఎన్ పద్మజ రన్నరప్‌గా నిలిచింది. 45 ఏళ్ల లోపు మహిళా ఉద్యోగుల టెన్నికాయిట్ డబుల్స్ పోటీల్లో పి.ధనశ్రీ, డి.శ్రీలక్ష్మి జట్టు విజయం సాధించగా ఎన్ పద్మజ, ఎం.సునంద జట్టు రన్నరప్‌గా నిలిచింది.

క్యాన్సర్‌పై నిర్లక్ష్యం వద్దు



వైద్య విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

తిరుపతి తుడా : క్యాన్సర్‌పై నిర్లక్ష్యం వహించవద్దని, 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ తెలిపారు. ఎస్వీ మెడికల్ కళాశాలలో చేపట్టిన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందన్నారు. దీన్ని అరికట్టేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు. అనంతరం వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథి, డాక్టర్లు మాధవి, సునీత, భారతి పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యానికి సీఎం జగన్ శ్రీకారం



పెరుమాళ్లపల్లిలో ఎంపీపీ మోహిత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

తిరుపతి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో గ్రామ స్వరాజ్యానికి శ్రీకారం చుట్టారని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. ఆయన మంగళవారం పెరుమాళ్లపల్లి పంచాయతీలో గడప గడపకూ మహా పాదయాత్ర చేపట్టారు. ఆయనకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొత్తపాటి మునీశ్వరరెడ్డి, సర్పంచ్ జోగి మోహన్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు పెద్దమంగారి గుణశేఖర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఎంపీపీ ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. వారు పొందిన లబ్ధిని వివరించారు. సమస్యలు తెలుసుకున్నారు. లక్ష్మీపురంలో రూ.60 లక్షలతో కాలువ పనులు, చందమామపల్లిలో రూ.22.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడదల మాధవరెడ్డి, నాయకులు బొందు భాస్కర్ రెడ్డి, గౌతమి రెడ్డి, పంచాయతీ ఉపసర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ పనుల పరిశీలన



అగర్‌బత్తీల యూనిట్‌ను పరిశీలిస్తున్న జేఈవో సదాభార్గవి

తిరుపతి అలిపిరి: టీటీడీ గోశాలలో నిర్మిస్తున్న ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్, అగర బత్తీల రెండో యూనిట్ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జేఈవో సదాభార్గవి అధికారులను ఆదేశించారు. ఆమె మంగళవారం పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ భక్తుల నుంచి విపరీతమైన డిమాండ్ ఉండడంతో అగరబత్తీల ఉత్పత్తిని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్, అగర బత్తీల రెండో యూనిట్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. వెటర్నరీ వర్సిటీ వీసీ పద్మనాభ రెడ్డి, టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ హరనాథ రెడ్డి, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ మనోహర్, అదనపు ఆరోగ్యాధికారి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

గుండెపోటు, క్యాన్సర్‌పై అవగాహన అవసరం

చంద్రగిరి: గుండెపోటు, క్యాన్సర్‌పై ప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఎస్వీ వైద్య కళాశాల డిప్యూటీ సివిల్ సర్జన్ రామాంజనేయులు తెలిపారు. గంగుడుపల్లిలో మంగళవారం చంద్రగిరి సీహెచ్‌సీ, తిరుపతి ప్రసూతి ఆస్పత్రి సంయుక్తంగా గుండెపోటు, క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాయి. ఆయన మాట్లాడుతూ అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, మానసిక ఒత్తిడి తదితర కారణాలతో గుండెపోటు వస్తుందని తెలిపారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రొఫెసర్ సునీత మాట్లాడుతూ ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే నయం చేసుకోవచ్చన్నారు. అనంతరం 61 మందికి పరీక్షలను చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అసిస్టెంట్ ప్రొఫసర్లు డాక్టర్ పవప కుమారి, భువనేశ్వరి, చంద్రగిరి మెడికల్ అధికారిణి డాక్టర్ సౌమ్యప్రియ పాల్గొన్నారు.

యంత్రాల రూపకల్పనపై విద్యార్థులకు అవగాహన

తిరుచానూరు : ఎస్వీ యూనివర్సిటీలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం 2022–23కు మంగళవారం మెకానికల్ ఇంజినీరింగ్ అసోసియేషన్‌ను ప్రారంభించారు. స్టార్టప్స్ మెంటరింగ్ సొసైటీ అండ్ కార్పొరేట్ డైరెక్టర్, పవర్ మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ హైదరాబాద్ ట్రైనర్ డాక్టర్ వెంకట హర్షవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు జీవితంలో డిజైన్ థింకింగ్ ప్రాముఖ్యత, యంత్రాల రూపకల్పనపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ మెకానికల్ ఇంజనీరింగ్ ప్రాముఖ్యతను, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపును గురించి వివరించారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ



మంచి పర్సంటైల్ స్కోరు సాధించిన విశ్వసాయి విద్యార్థులు

తిరుపతి ఎడ్యుకేషన్ : జేఈఈ మెయిన్స్ తొలి విడత పరీక్షా ఫలితాల్లో పలు ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ చూపారు. వారిని ఆయా విద్యా సంస్థల ప్రతినిధులు అభినందించారు.

విశ్వసాయిలో..

తిరుపతిలోని విశ్వసాయి విద్యాసంస్థ విద్యార్థులు కె.అఖిల్ 98.99, టి.యువదీప్ 96.89 పర్సంటైల్ స్కోరు సాధించారని ప్రిన్సిపాల్ జితేంద్ర ఓ ప్రకటనలో తెలిపారు.



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో 'నారాయణ' డీజీఎం కొండలరావు తదితరులు

నారాయణలో..

తిరుపతి నారాయణ విద్యాసంస్థ విద్యార్థులు బాబు సుజన్‌రెడ్డి, భువన్‌చంద్ర 99.98, శశాంక్‌రెడ్డి, మిఖిల్ 99.97, జశ్విన్‌రెడ్డి 99.93, కృతి, మనోజ్ సాయికుమార్ 99.92, అలాగే 126 మంది ఉత్తమ పర్సంటైల్ స్కోరు సాధించినట్లు డీజీఎం కొండలరావు తెలిపారు. వారిని విద్యాసంస్థ కోర్ డీన్ శ్రీనివాసరావు, డీన్లు వేణుగోపాల్, చక్రవర్తి, ప్రి న్సిపాల్స్ సురేష్, రామ య్య అభినందించారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో శ్రీచైతన్య ఏజీఎం, డీన్లు

శ్రీచైతన్యలో..

శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు జి.మహేంద్రరెడ్డి 99.927, జీవి.సాయిప్రణీత్ 99.855, డి.సాయివెంకటేష్ 99.777, సీ.సాయి ఈశ్వర్‌రెడ్డి 99.761, ఎన్వి.సాయిసాకేత్ 99.699, జీఎన్ఎం సుభాష్‌రెడ్డి, 99.679, ఎస్.లలిత 99.628, ఎం.జయదీప్ 99.197, బీఆర్.కుమార్‌రెడ్డి 99.194, పి.లతీష్ 99.162, వీ.పల్లవి నాయుడు 99.042 పర్సంటైల్ స్కోరు సాధించారని ఏజీఎం బీవీ.ప్రసాద్ తెలిపారు. వారిని కళాశాల డీన్లు కేఎల్‌జి.ప్రసాద్, రామమోహన్‌రావు, కుమార్, అధ్యాపకులు అభినందించారు.



రంగచేతన్ రామ్‌తిలక్, వై.భరద్వాజ్, టి.బాలాజీ

కృష్ణారెడ్డి చైతన్య అమరావతిలో..

తిరుపతిలోని కృష్ణారెడ్డి శ్రీచైతన్య (అమరావతి) అకాడమీ విద్యార్థులు రంగచేతన్ రామ్‌తిలక్ 99.30, వై.భరద్వాజ్ 98.88, టి.బాలాజీ 98.80, వల్లభనేని విశిష్ఠ 98.60, ఎ.హరికిషన్ 98.47, పి.యుగంధర్‌రెడ్డి, 98.44, జేవీ.సాయిజితిన్ 98.07 పర్సంటైల్ స్కోరు సాధించినట్లు కళాశాల చైర్మన్ బీవీ.కృష్ణారెడ్డి తెలిపారు. వారిని ఆయన అభినందించారు.

విద్యార్థులకు అభినందనలు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇటీవల విడుదలైన సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో తిరుపతిలోని ఎమరాల్డ్స్ ప్రొఫెషనల్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ విద్యాసంస్థ డైరెక్టర్లు ఈ.గిరిధర్‌రెడ్డి, కె.విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. డి.దామోదర్ 292, యు.జైనమ్‌జైన్ 286, ఎం.కార్తీక్‌రెడ్డి 274 మార్కులు సాధించారని తెలిపారు. వారిని మంగళవారం అభినందించారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఎమరాల్డ్స్ డైరెక్టర్లు